
30న గురుకులంలో మిగులు సీట్ల భర్తీకి పరీక్ష

ఎచ్చెర్ల, ఆగస్టు 27: ఎచ్చెర్లలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి ఈ నెల 30న పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో 2, 6వ తరగతిలో 3, ఎనిమిదిలో 2, ఇంటర్ ప్రథమ ఎంపీసీలో 11, బైపీసీలో రెండు ఎస్సీ కేటగిరీలో సీట్లు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. పదో తరగతిలో మార్కుల ఆధారంగా ఇంటర్ సీట్లు కేటాయిస్తామన్నారు. మిగిలిన వాటికి పరీక్ష నిర్వహించి సీట్లు కేటాయిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డు, అవసరమైన సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

- ఉద్దానంలో మళ్లీ చేపట్టనున్న పరిశోధనలు
- ఈ నెలాఖరు నుంచి ప్రారంభం
- అమెరికా నుంచి రానున్న బృందం
- గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం
- గత ఐదేళ్లుగా నిలిపివేసిన వైసీపీ ప్రభుత్వం

ఉద్దానాన్ని దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న కిడ్నీ మహమ్మారికి గల కారణాలు తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కిడ్నీ పరిశోధనలను మళ్లీ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతోంది. దీనికోసం అమెరికాకు చెందిన కొలంబియా యూనివర్సిటీ బృందం ఈ నెలాఖరులో జిల్లాకు రానుంది. దీంతో ఉద్దానం వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కిడ్నీ వ్యాధికి కారణమేంటి?


పలాసలో నిర్మించిన కిడ్నీ పరిశోధన కేంద్రం

ఇచ్ఛాపురం, ఆగస్టు 27: ఉద్దానం కిడ్నీ బాధితులకు ఉపశమనం కలిగించే విషయం. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన కిడ్నీ వ్యాధిపై పరిశోధనలు ఈ నెలాఖరులో మళ్లీ ప్రారంభంకానున్నాయి. దీనికోసం అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ పరిశోధన బృందం ఉద్దానంలో పర్యటించనుంది. ఇందుకు నిధుల కేటాయింపునకు సైతం రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం పరిశోధనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం కిడ్నీ వ్యాధి పరిశోధనలపై దృష్టిపెట్టింది. ఈ విషయంలో జనసేన అధినేత పవన్ చొరవ ప్రత్యేకమైనదని చెప్పొచ్చు. అప్పట్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ పెద్దగా పాత్ర పోషించలేదు. ఆటువంటి సమయంలో జనసేన అధినేత పవన్ ఫోకస్ పెట్టారు. ఉద్దానం కిడ్నీ వ్యాధిని బయట ప్రపంచానికి తెలిసేలా వాయిస్ వినిపించారు. దానిని చంద్రబాబు సర్కారు గుర్తించింది. వ్యాధి మూలాలను గుర్తించే పనిలో భాగంగా ఆస్ట్రేలియాకు చెందిన జార్జ్ ఇనిస్టిట్యూట్‌కు పరిశోధన బాధ్యతలను అప్పగించింది. మూడు దశల్లో పరిశోధనకు రూ.5.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. అప్పట్లో ఈ సంస్థ ప్రతినిధులు రెండు దశల్లో బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు జరిపారు. స్థానికంగా మట్టి, నీరు, గాలి, వరి, చేపలు, కూరగాయలను సైతం పరీక్షించారు. నీటిలో క్రోమియం, సిలికా, అర్సినిక్ అధికంగా ఉందని గుర్తించారు. రక్త నమూనా పరీక్షల ద్వారా కిడ్నీ పనితీరు తక్కువగా ఉందని గుర్తించగలిగారు. ప్రతి 100 మందిలో 16 మందికి కిడ్నీ పనితీరు తగ్గుతుందని తేల్చారు. అప్పట్లో పరిశోధనలు చేసిన సంస్థకు టీడీపీ ప్రభుత్వం రూ.1.5 కోట్లు చెల్లించింది. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పరిశోధనలను నిలిపివేసింది. నిధులు కేటాయించకపోవడంతో పరిశోధనల ప్రక్రియ నిలిచి పోయింది. సంబంధిత పరిశోధన సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసినా వైసీపీ ప్రభుత్వం మాత్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ పరిశోధనలు ప్రారంభంకానున్నాయి.

ఆ రెండు ప్రాజెక్టుల పేరుతో హడావుడి..

కిడ్నీ వ్యాధులపై నిరంతరం పరిశోధనలు జరిపితేనే దానికి కారణాలు తెలిసేవి. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. రెండు దశల్లో పరిశోధనలు పూర్తయ్యాయి. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిశోధనలు నిలిచిపోయాయి. కేవలం రూ.50 లక్షలు పరిశోధనలకు వెచ్చించి వైసీపీ ప్రభుత్వం ముఖం చాటేసింది. సంబంధిత సంస్థ పరిశోధనలకు ముందుకొచ్చినా నిధులు కేటాయించలేమని తేల్చిచెప్పింది. పలాసలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను వైసీపీ ప్రభుత్వ ఏర్పాటు చేసింది. జలజీవన్ పథకం పేరిట పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలకు తాగునీరు అందించేందుకు ఉద్దానం సమగ్ర మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో గత డిసెంబరులో జగన్ ప్రారంభించారు. కానీ, ఆస్పత్రితో పాటు పరిశోధన కేంద్రంలో సేవలు మాత్రం ప్రారంభం కాలేదు. డయాలసిస్ పరికరాలను పాతవే ఏర్పాటు చేశారు. 41 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా.. 15 మంది మాత్రమే ఉన్నారు. అరకొర సిబ్బందితో సేవలందిస్తున్నారు. ఉద్దానం శుద్ధ జలాలు సైతం అందని పరిస్థితి. అప్పట్లో ట్రయల్ రన్ చేసి విడిచిపెట్టారు. ఈ రెండు ప్రాజెక్టులు చేశామని చెప్పి గత సర్కారు పరిశోధనలు నిలిపివేశారు. అటు వ్యాధి మూలం తెలియక.. ఇటు బాధితులు వైద్యసేవలందక విశాఖలో సేవలు పొందాల్సిన పరి స్థితి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశోధనలకు ప్రోత్సాహం అందిస్తుండడంతో ఉద్దానంలో వ్యాధి మూలాలు తెలుస్తాయని ఆశలు చిగురిస్తున్నాయి.

ఆ మూడు నియోజకవర్గాల్లో అధికం..

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో కిడ్నీ వ్యాధుల తీవ్రత అధికం. గత 25 సంవత్సరాల్లో 35 వేల మంది చనిపోయి ఉంటారని ప్రజాసంఘాల సర్వేలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రాణాంతక రుగ్మతకు కారణం ఏమిటన్నది ఇప్పటికీ అంతుపట్టడం లేదు. తాగే నీరా? బీపీ, షుగర్ వ్యాధులా? పంటలకు కొట్టే పురుగుల మందులా? అనేది ఏదీ నిజ నిర్ధారణ కాలేదు. కిడ్నీ వ్యాధులతో మృతిచెందిన వారిలో శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాకారులు ఉన్నారు. భర్తను కోల్పోయిన భార్య, భార్యను కోల్పోయిన భర్త, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు.. ఇలా హృదయ విదారక ఘటనలు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి. వారి బాధలు వినిపిస్తుంటాయి.

నిత్యం మరణాలే..

ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళిలో సగటున వారానికి, నెలకు ఒకరు చొప్పున కిడ్నీ వ్యాధితో మరణిస్తూనే ఉంటారు. మరికొందరు డయాలసిస్ చేయించుకుంటూ మరణానికి దగ్గరగా ఉంటారు. వ్యాధితో మరణించే కుటుంబాల వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుంది. భర్త కోసం కిడ్నీ దానం చేసిన భార్య, కొడుకు కోసం కిడ్నీ దానం చేసిన తల్లిదండ్రులు ఉద్దానంలో కోకొల్లలు. అయినా సరే అయిన వారిని దక్కించుకోలేదని దౌర్భాగ్య పరిస్థితి ఉద్దానంలో ఉంది. కవిటి, హరిపురం,సోంపేట, టెక్కలిలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసినా వైద్యులు, వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులు విశాఖ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

కిడ్నీ వ్యాధి శాపంగా మారింది

ఉద్దానం ప్రాంతానికి కిడ్నీ వ్యాధి శాపంగా మారింది. దీనికి కారణాలు తెలియడం లేదు. నేను ఏడేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాను. మూలాలు తెలిస్తే కదా జాగ్రత్తలు తీసుకోగలం. కిడ్నీ వ్యాధుల విషయంలో పరిశోధనలు కొనసాగాలి. గత ఐదేళ్లలో పరిశోధనలు నిలిచిపోయాయి. అలాగని కిడ్నీ పరిశోధన కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో సేవలు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశోధనలు ప్రారంభించేందుకు సిద్ధపడుతుండడం శుభపరిణామం.

-నీలాపు ఉమాపతి, నీలాపుపుట్టుగ

శుభ పరిణామం

ఈ ప్రాంతమంటేనే ఒక రకమైన భయం ఇతరుల్లో ఉంది. అసలు కిడ్నీ వ్యాధులు ఎందుకు వస్తున్నాయో నిర్ధారణ కావాలి. ఈ ప్రాంతంలో ఉండాలంటే భయం. చుట్టారికాలు కలుపుకోవాలంటే భయం. చాలా ఇబ్బంది పడుతున్నాం. పరిశోధనలు పూర్తిచేసి వ్యాధికి కారణాలు గుర్తించాలి. మెరుగైన వైద్యసేవలందించాల్సిన అవసరం ఉంది. గత పదేళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నాను.

-సుగ్గు లక్ష్మి, సన్యాసిపుట్టుగ

నిరంతర పరిశోధనలు జరగాలి



ఉద్దానంలో కిడ్నీ వ్యాధికి గల కారణాలు తెలుసుకు నేందుకు నిరంతర పరిశోధనలు జరగాలి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి మరణాలు ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే పరిశోధనలు లోతుగా జరగాలి. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీకి పరిశోధనల్లో మంచి పేరుంది. అక్కడ నిపుణులు పరిశోధనలకు ముందుకు రావడం సంతోషం.

-డాక్టర్ ఉలాల కోదండరామ్, జనరల్ సర్జన్, కేజీహెచ్ ప్రొఫెసర్, ఇచ్ఛాపురం

సమస్యలు కొండంత..
పరిష్కారం గోరంత..

- గత ఐదేళ్లూ పట్టించుకోని వైసీపీ సర్కారు
- మొక్కుబడిగా జడ్పీ సమావేశాల నిర్వహణ
- కూటమి ప్రభుత్వంలో తీరుమారేనా?
- నేడు జడ్పీ సర్వ సభ్య సమావేశం
- హాజరుకానున్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు



(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

గత వైసీపీ పాలనలో జడ్పీ సమావేశాలు వచ్చామా.. వెళ్లామా అన్న చందాన జరిగేవి. జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించిన సందర్భాలు చాలా తక్కువ. సమస్యలు కొండలా పేరుకుపోయినా గత ఐదేళ్లలో వాటిని పరిష్కరించిన పాపాన పోలేదు. కేవలం కొన్ని ప్రభుత్వ శాఖలపైనే మొక్కుబడిగా చర్చించి వదిలేసేవారు. ఎంతసేపూ ప్రతిపక్షాన్ని విమర్శించడానికే సభ్యులు పరిమితమయ్యేవారు. ప్రజా సంక్షేమం కోసం శాశ్వతంగా తీసుకున్న చర్యలు శూన్యం. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి బుధవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఇవీ సమస్యలు

- జిల్లా అంతటా రేషన్ బియ్యాన్ని వ్యాపారులు రూ.12 చొప్పున కొనుగోలు చేసి వాటినే రీసైక్లింగ్ చేసి విక్రయిస్తున్నారు. రకరకాల బ్రాండ్ల పేరిట మార్కెట్లలో సన్నబియ్యం అంటూ విక్రయాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల్లో చాలాచోట్ల అక్రమాలు జరిగాయి. అలాగే చాలా గ్రామాల్లో ప్రజలకు జగనన్న ఇళ్ల స్థలాలను కొండప్రాంతాల్లో స్థలాలు ఇచ్చారు. ఈ రెండు కార్యక్రమాలపై విచారణ చేపడితే గతప్రభుత్వ పెద్దల పాత్ర తేలుతుంది. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలి.
- జిల్లాలో వంశధార, నాగావళి నదీతీరాల్లో ఇసుకపై కొందరు గద్దల్లా వాలిపోతున్నారు. టీడీపీ, వైసీపీ నాయకులు కలసి ఇసుకను తరలించుకుపోతున్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పార్కులు అధ్వానం

- శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో పార్కులు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. మూడు పార్కులు మినహా.. మిగిలిన వాటికి కనీస మరమ్మతులు చేపట్టలేదు. అలాగే నగరపాలక సంస్థలో కీలక అధికారులు, సిబ్బంది పోస్టులన్నీ ఖాళీయే. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది. అంతర్గత డ్రైనేజీ, రింగురోడ్డు, నదిలో డైక్ నిర్మాణం, మురుగునీటిని శుద్ధిచేసి మరలా నదిలోకి విడిచిపెట్టడం వంటి పనులు గత ఐదేళ్ల కాలంగా నిలిచిపోయాయి. మురుగు కాలువలు శుభ్రంచేయాలని మంత్రి, ఎమ్మెల్యే ఆదేశిస్తేనే అధికారులు ఇటీవల పనులు ప్రారంభించారు. నగరపాలక సంస్థపై ప్రత్యేకంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది.

చెరువులు ఆక్రమణ..

- ఆమదాలవలస, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, నరసన్నపేట ప్రాంతాల్లో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. వాటిపై తీసుకున్న చర్యలు లేవు.

- మద్యం దుకాణాలు చాలావరకు సమయపాలన పాటించడంలేదు. బార్లు సైతం తెల్లవారుజామునుంచే తెరుచుకుంటున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే దుకాణాల్లో మద్యం లభ్యమవుతుంది. జిల్లా కేంద్రంలో సైతం ఇలానే జరుగుతోంది. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు చాపకింద నీరులా కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా మద్యం విక్రయాలు, బెల్టు దుకాణాలపై చర్యలు లేవు.

వైద్యులు ఉండరు..

- శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో అధిక మంది వైద్యులు ఉండడం లేదు. ఉదయం ఆస్పత్రికి వెళ్లి ఎఫ్ఎల్ఆర్ఎస్‌లో హాజరు వేసి.. మరలా కొద్దిసేపటికే నగరంలో డేఅండ్‌నైట్ జంక్షన్‌లో ఉన్న ప్రైవేటు క్లినిక్‌లకు వచ్చేస్తున్నారు. సాయంత్రం మళ్లీ ఆస్పత్రికి వెళ్లి హాజరువేసేసి వచ్చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించే సమయాల్లో ఆసుపత్రుల్లోనే వైద్యులు ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి.

ప్రగతి లేని జల్‌జీవన్

- జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో ప్రగతి లేదు. గత ప్రభుత్వ పాలనలో అంతా హడావిడి మాత్రమే. పూర్తిస్థాయిలో ఇప్పటికీ జిల్లాలో అన్ని మండలాలకు సురక్షిత నీరు సరఫరా లేదాయె. ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తి కాలేదు. గతంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల ధార పథకాన్ని అటకెక్కించేశారు. పైపులైన్ల నిర్మాణం కోసం రోడ్డుమధ్యలో తవ్వేసి వదిలేస్తున్నారు. జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి.

- వంశధార ప్రాజెక్టు, ఆఫ్‌షోర్, మహేంద్ర తనయ, నదుల అనుసంధానం, ఎత్తిపోతల పథకాల వంటి వాటిపై గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపింది. అప్పుడున్న అధికారులు కూడా అప్పటి ప్రజాప్రతినిధులకు వంతపాడుతూ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. ఇప్పటికైనా సాగునీటిపరంగా జిల్లాలో పెండింగ్ పనులు పూర్తిచేయాలి.
- ఇంటి వద్దకే రేషన్ అంటూ బియ్యం మాత్రమే సరఫరా చేస్తు న్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుం చి రేషన్ డిపోలకు సరఫరా అవు తున్న బియ్యం బస్తాలో రెండు కిలోలు తక్కువగా ఉంటున్నాయి. కంది పప్పు, పంచదార గత రెండు మా సాల నుంచి సరఫరా కావ ట్లేదు.
- చాలా పీహెచ్‌సీల్లో ప్రసవాలు నిర్వహించడంలేదు. అధిక పీహెచ్ సీలు ఒకటీ రెండూ ప్రసవాలు చేసి.. మమ అనిపించేస్తున్నాయి. ఎక్కడా లక్ష్యాలు చేరుకోవడం లేదు. పరిస్థితి విష మించిందని రిఫరల్ పేరిట ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు గర్భిణులను పంపించేస్తున్నారు.
- పలాస, నరసన్నపేట, ఎచ్చెర్ల ప్రాంతాల్లో కొండలు కనుమరుగవుతున్నాయి. గత ఐదేళ్లలో వైసీపీకి చెందిన నాయకులు కొండలను కొల్లగొట్టి నామరూపాలు మార్చేశారు. కంకర తవ్వకాలు చేపట్టి కోట్లు కూడబెట్టుకున్నారు. పర్యా వరణానికి ఇబ్బంది కల్పించారు.

రెవెన్యూ సదస్సులకు సిద్ధం కావాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కలెక్టరేట్, ఆగస్టు 27: జిల్లాలో త్వరలో జరగనున్న గ్రామ రెవెన్యూ సదస్సులకు సమగ్ర ప్రణాళికలతో సిద్ధం కావాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సున్నితమైన భూ సమస్యలపై సదస్సులు నిర్వహిస్తున్నందున రెవెన్యూ అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగాలని అన్నారు. ముఖ్యంగా అసైన్డ్ భూముల సర్వేను మరోసారి పూర్తి చేయాలన్నారు. జేసీ ఆధ్వర్యంలో త్వరలోనే గ్రామాల వారీగా తేదీలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. 'మీకోసం' వచ్చే వినతుల్లో ఎన్నింటిని పరిష్కరించారు?. మిగిలినవి ఏ దశల్లో ఉన్నాయో ప్రతీరోజు సమీక్షించాలన్నారు. రీఓపెన్ కేసులు ఒక్కటి కూడా నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో అలసత్వం తగదని అన్నారు. ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి అందిన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసుల పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ-పంట నమోదుకు సెప్టెంబరు 15 వరకు మాత్రమే సమయం ఉన్నందున, ఈలోగా పంట వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ-పంట నమోదులో 60శాతం కంటే తక్కువ ఉన్న మండలాల్లో రానున్న వారం రోజుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో పొరపాట్లుకు తావులేని విధంగా క్షేత్రస్థాయిలో అన్ని విధాలా విచారించిన తర్వాతే జారీ చేయాలన్నారు. త్వరలో జరగబోయే ఉద్యోగుల బదిలీలను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఆర్వో అప్పారావు, జడ్పీ సీఈవో వేంకటేశ్వరరావు, డీపీవో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, వ్యవసాయాధికారి కె.శ్రీధర్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను కరిచిన ఎలుకలు

- నరసన్నపేట సామాజిక ఆస్పత్రికి తరలింపు

నరసన్నపేట, ఆగస్టు 27: తామరాపల్లిలోని మహిళా గురుకుల కళాశాలలో సోమవారం రాత్రి ఐదుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచాయి. వారు నిద్రపోతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. దీంతో గాయపడిన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థిని రోహిణి, ప్రథమ సంవత్సర విద్యార్థినులు స్రవంతి, హారిక, బాలమణి, సౌజన్యలను గురుకుల కళాశాల సిబ్బంది ప్రాథమిక వైద్యం అందజేశారు. బుధవారం నరసన్నపేట సామాజిక ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు వారికి రక్తపరీక్షలు నిర్వహించి చికిత్స అందజేశారు. కళాశాల వసతి గృహం చుట్టూ పాములు, ఎలుకల బెడద ఎక్కువగా ఉందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గదుల్లోకి విష కీటకాలు రాకుండా మెస్‌లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఆస్పత్రిలో విద్యార్థినులు

8న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

శ్రీకాకుళం స్పోర్ట్స్, ఆగస్టు 28: జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌కు క్రీడాకారుల ఎంపిక పోటీలు సెప్టెంబరు 8న స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ కొన్న వెంకటేశ్వరరావు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కొన్న చిన్నారావు మెమోరియల్ పేరిట సెప్టెంబరు 8న ఈ పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో విజేతలు 14 నుంచి 16వ తేదీ వరకు నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తిగల బాలబాలికలు అండర్-14, 16, 18, 20 విభాగాల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

ఎన్‌జీ రంగా వర్సిటీలో పీజీ, పీహెచ్‌డీ

గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ- పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ), పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. పీజీలో ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంటెక్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. పీజీ కోర్సుల వ్యవధి రెండేళ్లు. పీహెచ్‌డీ వ్యవధి మూడేళ్లు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్‌లు వర్తిస్తాయి.



అర్హత వివరాలు: సంబంధిత స్పెషలైజేషన్‌తో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసినవారు పీహెచ్‌డీకి అప్లయ్ చేసుకోవచ్చు. పీజీ స్థాయిలో కనీసం 60 శాతం మార్కులు ఉండాలి.

ఎంపిక వివరాలు: ఐకార్ నిర్వహించే ఆలిండియా ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(ఏఐఈఈఏ)/ఆలిండియా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్(ఏఐసీఈ) స్కోర్, అకడమిక్ ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

- పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఏఐఈఈఏ స్కోర్‌కు 70%, అకడమిక్ ప్రతిభకు 30% వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు మాత్రం అకడమిక్ ప్రతిభకు 30%; ఏఐఈఈఏ స్కోర్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలకు 70% వెయిటేజీ ఇస్తారు.
- డాక్టోరల్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి డిగ్రీ మార్కులకు 10%, పీజీ మార్కులకు 30%, ఐకార్ ఏఐసీఈ స్కోర్‌కు 50%, ఇంటర్వ్యూకి 10% వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- **ఫీజు:** జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.1500; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.750
- **దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 13
- **దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు చివరి తేదీ:** సెప్టెంబరు 17
- **సర్టిఫికెట్ల వెరిఫికేషన్:** సెప్టెంబరు 18 నుంచి 23 వరకు
- **అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల:** సెప్టెంబరు 24
- **పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు:** సెప్టెంబరు 24 నుంచి 27 వరకు
- **ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూలు:** అక్టోబరు 8
- **ఫిజికల్ కౌన్సెలింగ్:** అక్టోబరు 9
- **వెబ్‌సైట్:** angrau.ac.in

దిక్సూచి

Adani Gyan Jyoti

Description: Adani Group is offering this scholarship to first-year students who are domiciles of Andhra Pradesh, Rajasthan, Gujarat, Odisha, and Chhattisgarh and are pursuing courses related to JEE, NEET, CLAT, CA Foundation, and Economics, supporting their educational journey.

Eligibility: Open for candidates who are domiciles of Andhra Pradesh, Rajasthan, Gujarat, Odisha, and Chhattisgarh only. ● Only first-year students pursuing BA Economics, BSc Economics, BEc, B.E./B.Tech., Integrated 5-Year Dual-Degree M.Tech., MBBS, and LLB courses are eligible.

- Applicants must have passed their higher secondary/pre-university/ intermediate/ CBSE/ ISC or equivalent board exams after 2023.
- Admission must be based on the merit rank from state or national-level entrance exams.
- Family income must not exceed INR 4,50,000 per annum from all sources.

Prizes & Rewards: Up to INR 3,50,000 (tuition fee) annually. ***Last Date to Apply:*** 07-10-2024

Application mode: Online application only

Short Url: www.b4s.in/aj/AGSP5

Reliance Foundation Postgraduate

Description: The Reliance Foundation Postgraduate Scholarships aim to enable and propel India's future leaders who can think big, think green, and think digital for the benefit of society.

Eligibility:

- Students who are enrolled in the first-year full-time regular postgraduation programmes pursuing select future-ready courses from Engineering, Technology, Energy and Life-Sciences
- Must have secured 550 to 1,000 in the GATE examination

OR

- Must have scored 7.5 or above in their undergraduate CGPA (or % normalized to CGPA) [If students have not attempted GATE]
- Open for resident Indian citizens.

Prizes & Rewards: Up to INR 6,00,000 over the duration of the degree

Last Date to Apply: 06-10-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/RFS10

SCHOLARSHIP ALERT

HDFC Bank Parivartan's ECSS Programme

Description: HDFC Bank invites applications from students studying in Class 1 to the postgraduate level. The scholarship supports meritorious and needy students belonging to underprivileged sections of society.

Eligibility: The scholarship is open to Indian nationals only. The students must be studying in Class 1 to 12, or pursuing diploma, ITI, polytechnic, undergraduate or postgraduate (including general and professional) courses. The applicants must have passed their previous qualifying examination with at least 55% marks, and their annual family income must be less than or equal to INR 2.5 lakh. Preference will be given to applicants who have experienced personal or family crises in the past three years, preventing them from continuing to bear the cost of education and putting them at risk of dropping out.

Prizes & Rewards: Up to INR 75,000

Last Date to Apply: 04-09-2024

Application mode: Online only

Short Url: www.b4s.in/aj/HDFC54

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/PIPo4nXలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

'అమ్మ' అధ్యక్ష పదవికి మోహన్‌లాల్ రాజీనామా

- నటి రేవతిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సిద్ధిఖీ
- మీడియా ఆజ్యం పోస్తోంది కేంద్రమంత్రి సురేశ్ గోపి

జస్టిస్ హేమ కమిటీ నివేదిక నేపథ్యంలో మలయాళ చిత్రసీమ మరింత వేడెక్కుతోంది. ఆరోపణలతో మొదలై విమర్శలు, ఖండనలు, రాజీనామాలను దాటి వ్యవహారం కేసుల దాకా వెళ్లింది. మంగళవారం మరికొందరు నటీమణులు 'మీటూ' అంటూ ముందుకొచ్చారు. మల్లూవుడ్‌లో తాము ఎదుర్కొన్న వేధింపులను వారు బయటపెట్టగా, ఆధారాలు చూపాలంటూ వారిపై ఆరోపణలను ఎదుర్కొంటున్న వారు ఎదురుదాడికి దిగారు. ఈ పరిణామాలతో కీలక స్థానాల్లో ఉన్న సినీ ప్రముఖులు సైతం ఆరోపణలకు సమాధానం చెప్పలేక తమ పదవులను త్యజిస్తున్నారు. ఇన్నాళ్లూ చక్కటి అభిరుచితో సినిమాలను తెరకెక్కిస్తూ జాతీయ స్థాయిలో ఖ్యాతిని కూడగట్టుకున్న మలయాళ సినిమా ఇప్పుడు మహిళలపై వేధింపులతో వార్తలతో అపఖ్యాతి మూటగట్టుకుంటోందనేది సగటు ప్రేక్షకుడి ఆవేదన.

మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్ రద్దు

జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో నటుడు







మోహన్‌లాల్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమ్మ(అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. కీలక వ్యక్తులపై లైంగిక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నైతిక బాధ్యతగా ఆయనతో పాటు మరో 17 మంది సభ్యులు తమ పదవులకి రాజీనామా చేశారు. అలాగే, ఈ చిత్రమండలిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, లైంగిక ఆరోపణల నేపథ్యంలో.. ఇటీవలే దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్ కేరళ చలనచిత్ర మండలి అధ్యక్షుడి పదవి నుంచి వైదొలిగారు. నటుడు సిద్ధిఖీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. తన పరువుకు భంగం కలిగించారని నటి రేవతిపై ఆయన కేరళ డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్‌కు ఫిర్యాదు చేశారు. మలయాళ చిత్రపరిశ్రమలో లైంగిక వేధింపులపై వస్తున్న ఆరోపణలపై కేంద్ర మంత్రి సురేశ్ గోపి స్పందించారు. "చిత్ర సీమలో వస్తున్న లైంగిక ఆరోపణల గురించి మీడియా చేస్తున్న ప్రచారం ప్రజలని తప్పుదోవ పట్టిస్తోంది. స్వలాభం కోసం మీడియా ఇలా వాస్తవాలు తెలియకుండా ప్రచారం చేయడం సరికాదు" అని ఆయన అభిప్రాయపడ్డారు.

ముఖం చూపించి మాట్లాడు

నటుడు, 'అమ్మ' జాయింట్ సెక్రటరీ బాబూరాజ్‌పై ఓ జూనియర్ ఆర్టిస్ట్ ఇటీవలే లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను ఆయన మంగళవారం ఖండించారు. "ఎవరైతే నాపై ఆరోపణలు చేశారో.. ముఖం చూపించి మాట్లాడాలని సవాలు విసురుతున్నాను" అని పేర్కొన్నారు. అయితే ఇటీవలే ఓ జూనియర్ ఆర్టిస్ట్ బాబూరాజ్‌పై ఆరోపణలు చేశారు. "బాబూరాజ్.. నన్ను ఓ సినిమాలో ఎంపిక చేశానని.. నా పాత్ర కోసం చర్చించడానికి దర్శకులు, నిర్మాతలు వస్తున్నారని.. తన ఇంటికి పిలిచాడు. తన మాటలు నమ్మి నేను వెళ్లాను. కాసేపటికి ఆయన.. సినిమాలో నీ పాత్ర కోసం చర్చలు జరుగుతున్నాయి.. కాసేపు విశ్రాంతి తీసుకోమ్మని ఓ రూమ్ చూపించారు. నేను రూమ్‌లో ఉండగా బాబూరాజ్ బలవంతంగా లోపలికి దూసుకొచ్చి నాపై లైంగిక దాడి చేశారు" అని ఆ జూనియర్ ఆర్టిస్ తన పేరు వెల్లడించకుండా సోషల్ మీడియాలో ఆరోపించారు.

బెంగాలీ ఇండస్ట్రీలోనూ...

మలయాళ పరిశ్రమలోనే కాదు బెంగాలీ చిత్రసీమలోనూ మహిళలపై వేధింపులు ఉన్నాయని నటి రితాభరి చక్రవర్తి ఆరోపించారు. "నాతోటి నటీమణులు, దర్శక, నిర్మాతలు, హీరోల చేతిలో వేధింపులను ఎదుర్కొన్నారు. బెంగాలీ చిత్రసీమలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జస్టిస్ హేమ కమిటీలాంటిదే ఇక్కడా ఏర్పాటు చేయాలి" అని రితాభరి సోషల్‌మీడియాలో బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేశారు.



'ఇంతకుముందు ప్రమోషన్స్‌కు కూడా సమయం కేటాయించాలనే ఆలోచన ఉండేది కాదు. కంటెంట్ సినిమాను చూసుకుంటుందని అనుకొనేవాణ్ణి. అది నిజమే అయినా సినిమాను ప్రేక్షకుల దగ్గరకు చేర్చడం మన బాధ్యత. రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారికి సినిమా గురించి ఆటో

నా నిర్మాతలందరూ హ్యాపీగా ఉండాలి

మేటిక్‌గా తెలుస్తుంది. రెగ్యులర్‌గా ఫాలో కాని వారు, ఇతర పనుల్లో బిజీగా ఉండేవారికి కూడా సినిమా సమాచారాన్ని అందించాలంటే ప్రమోషన్స్ పెద్ద స్థాయిలో చేయాలి. సినిమాను చూడాలనే ఆలోచన వారికి కలిగించాలి' అన్నారు నాని. ఆయన హీరోగా నటించిన 'సరిపోదా శనివారం' చిత్రం గురువారం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నాని మీడియాకు వెల్లడించిన చిత్ర విశేషాలివి.

- ఈ సినిమాలో పాయింట్ చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. సాధారణంగా నా సినిమాలన్నింటిలో తెలియని బరువుని నేనే మోస్తుంటాను. కానీ ఈ సినిమాలో ఎస్.జె. సూర్య, వివేక్ ఆ బరువు మోశారు. నేను కొంచెం బ్యాక్‌సీట్ తీసుకున్నా. పెర్ఫార్మెన్స్ పరంగా సూర్య, ప్రియాంక, మురళీశర్మ.. ఇలా అందరిపై భారం ఉంది.
- ఈ సినిమాలో సూర్య పోషించిన పాత్రకు ఆయన తప్ప మరో ఛాయిస్ లేదు. అద్భుతంగా నటించారు. నా ప్రతి సినిమాకూ దర్శకుడి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌లా పని చేస్తాను. నా నిర్మాతలందరూ హ్యాపీగా ఉండాలని కోరుకుంటాను. సినిమా రిలీజైన తర్వాత అందరూ హ్యాపీగా ఉన్నారని తెలిస్తే సక్సెస్ అయ్యానని ఫీలవుతా.
- ఈ సినిమాకు 'సరిపోదా శనివారం' అని పేరు పెట్టడానికి ఎమోషనల్ రీజన్ ఉంది. నా ఫేవరేట్ మూమెంట్ అది. సినిమా ప్రారంభమైన ఐదు నిముషాలకు వస్తుంది. స్క్రీన్‌ప్లే, నేరేషన్ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటుంది.

ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రం



రాజ్ తరుణ్ హీరోగా నటించిన 'భలే ఉన్నాడే' చిత్రం సెప్టెంబర్ 7న విడుదల కానుంది. శివసాయి వర్ధన్ దర్శకత్వంలో ఎన్వీ కిరణ్‌కుమార్ నిర్మించారు. దర్శకుడు మారుతి సమర్పకుడు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాజ్ తరుణ్ మాట్లాడుతూ 'శివసాయి సినిమాను డీల్ చేసే విధానం అద్భుతంగా ఉంది. నిర్మాత కిరణ్ ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో సపోర్ట్ చేశారు. మారుతితో పనిచేయాలనే కోరిక ఈ సినిమాతో తీరింది. ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రం ఇది' అన్నారు. 'వినాయకచవితి రోజున సినిమాను విడుదల చేస్తున్నాం. పొద్దున్నే పూజ చేసుకుని సాయంత్రం సినిమాకి వచ్చేయండి' అని కోరారు దర్శకుడు శివసాయి. మంచి సినిమా చూశామనే నమ్మకం ఉందనీ, అందరికీ నచ్చుతుందని నిర్మాత కిరణ్‌కుమార్ చెప్పారు.



ఆ కళలో ఆరితేరలేదు

నా సినిమాలకు విస్తృత ప్రజాధరణ లభించేలా ప్రచారం చేసే కళలో నేను నిష్ణాతుణ్ణి కాను అని జాతీయ ఉత్తమ నటుడు, కన్నడ హీరో రిషబ్ శెట్టి అన్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో రూపొందిన చిత్రం 'లాఫింగ్ బుద్ధ'. ఈ చిత్రం శాటిలైట్, ఓటీటీ బిజినెస్ పూర్తిగా నిరాశపరిచిందని ఆయన చెప్పారు. 'లాఫింగ్ బుద్ధ' ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ గురించి రిషబ్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. 'కన్నడ చిత్ర పరిశ్రమలో ప్రీ రిలీజ్ బిజినెస్ ఆశాజనకంగా లేదు. పెద్ద సినిమాలకు సైతం ఈ విషయంలో ఇబ్బందులు తప్పడం లేదు, కొన్ని చేదు అనుభవాల దృష్ట్యా కన్నడ సినిమాలను కొనేందుకు ఓటీటీ వేదికలు ముందుకు రావడం లేదు. 'లాఫింగ్ బుద్ధ' చిత్రానికి ప్రీ రిలీజ్ బిజినెస్ జీరో' అని ఆయన చెప్పారు.

కొత్తగా..

వినోదం పంచే ప్రేమగాథ



నారా రోహిత్ కథానాయకుడిగా నటించిన 'సుందరకాండ' చిత్రం టీజర్ విడుదల కార్యక్రమాన్ని యూనిట్ మంగళవారం నిర్వహించింది. తన స్వప్న సుందరి కోసం అన్వేషించే క్రమంలో ఆయన పండించిన వినోదం అలరించింది. నారా రోహిత్ మాట్లాడుతూ 'ఇదొక వినూత్న ప్రేమగాథ, నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది' అన్నారు. ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని మా చిత్రం ఇస్తుంది అని దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి చెప్పారు.



దసరాకు సూపర్ హీరో

సుధీర్‌బాబు కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. తండ్రీ కొడుకుల ప్రేమ, అనుబంధం నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతోంది. సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి కావొచ్చింది. మంగళవారం చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. దసరాకు ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

తల్లి మనసుకు అద్దం పట్టే సినిమా



సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'తల్లి మనసు'. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజ్, సాత్విక్, సాహిత్య ముఖ్య పాత్రధారులు. షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు శ్రీనివాస్ (సిప్పి) చెప్పారు. సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్‌ను పూర్తి చేస్తామని నిర్మాత ముత్యాల కిశోర్ తెలిపారు.

ఐదు భాషల్లో కొటేషన్ గ్యాంగ్



జాకీ ష్రాఫ్, ప్రియమణి, సన్నీ లియోన్, సారా అర్జున్ ప్రధాన పాత్రలు పోషించిన 'క్యాజీ' చిత్రం ఈ నెల 30న ఐదు భాషల్లో విడుదల కానుంది. తెలుగు వరల్డ్ వైడ్ హక్కుల్ని వేణుగోపాల్ సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ప్రసన్నకుమార్, దామోదర ప్రసాద్ హజరయ్యారు. ఇది మాస్ మసాలా కమర్షియల్ ఎంటర్‌టైనర్ అని వేణుగోపాల్ చెప్పారు. అద్భుతమైన లొకేషన్స్‌లో చిత్రీకరించిన ఈ చిత్రం అందరికీ నచ్చుతుందని చిత్ర సమర్పకుడు ఎన్టీఆర్ శ్రీను చెప్పారు.

కొత్త కాన్సెప్ట్‌తో కళింగ



ధ్రువ వాయు హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'కళింగ'. ప్రజ్ఞా నయన్ హీరోయిన్. సెప్టెంబర్ 13న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ధ్రువ వాయు మాట్లాడుతూ 'తెలుగులో ఇంతవరకూ రాని కాన్సెప్ట్‌తో 'కళింగ' రూపుదిద్దుకుంది. ఇది రెగ్యులర్ మూవీ కాదు' అన్నారు. ఈ సినిమాను చాలా వరకూ అవుట్‌డోర్‌లో, ఫారెస్ట్‌లో తీశామనీ, సినిమా అద్భుతంగా వచ్చిందని నిర్మాతలు పృథ్వీ యాదవ్, దీప్తి కొండవీటి చెప్పారు.



నిరుద్యోగి ప్రేమకథ

విప్లవ్ ప్రధాన పాత్ర పోషిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఈసారైనా'. ఉద్యోగం కోసం వెదుక్కుంటున్న ఓ యువకుడు ప్రేమలో పడడం, చివరకు ఉద్యోగాన్ని పొందాడా, ప్రేమలో విజయం సాధించాడా అనేది ఆసక్తికరమని దర్శకుడు విప్లవ్ చెప్పారు. గ్రామీణ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో అశ్విని అయలూరు హీరోయిన్. సంకీర్త్ కొండ సహ నిర్మాత.

తిన్న 'దంత' కక్కించాలని..!

- ఉపాధిలో వైసీపీ అక్రమాలపై టీడీపీ ఆరోపణలు
- దంత గ్రామంలో బాహాబాహీ



పరస్పరం నెట్టుకుంటున్న గ్రామస్థులు

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం డ్వామా పీడీ చిట్టిరాజు ఆధ్వర్యంలో ఉపాధి హామీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత గ్రామానికి చెందిన అధికార, ప్రతిపక్ష నేతలు బాహాబాహీకి దిగారు. గడిచిన ఐదేళ్లలో ఉపాధి హామీలో పెద్దమొత్తంలో అవినీతి చోటుచేసుకుందని అధికార టీడీపీకి చెందిన కొంతమంది ఆరోపించగా... ప్రతిపక్షాల వారు వ్యతిరేకించారు. మాటామాటా పెరిగి ఇరువర్గాల వారు ఒక్కసారిగా కొట్లాటలు, తోపులాటలతో రోడ్డెక్కారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దురుసుగా ప్రవర్తించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. దంత పరిధిలో ఉపాధి హామీ పనుల్లో భారీగా అవినీతి జరిగిందని... తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు అందుకున్న వారి సంఖ్య కూడా అధికంగా ఉందని వారు ఆరోపించారు. 325 పింఛన్లలలో 60 మంది తప్పుడు ధ్రువపత్రాలతో పొందారని ఆరోపించారు. మత్స్యకారుల పేరుతో 8 పింఛన్లు వస్తున్నాయని, అసలు గ్రామంలో ఆ కుటుంబాలే లేవని కొంతమంది స్పష్టం చేశారు. సరియాపల్లిలో 20, కొత్తపల్లిలో 28, యలమంచిలిలో 38, జగన్నాథపురంలో 30 పింఛన్లు తప్పుడు ధ్రువపత్రాలతో అందుకుంటున్నారని సామాజిక తనిఖీలలో రుజువైంది. కొన్ని పంచాయతీల్లో ఒకే రేషన్ కార్డుకు రెండు జాబు కార్డులు ఉన్నట్టు బయటపడింది. ఎత్తురాళ్లపాడు పంచాయతీ ధర్మకోనేరు చెరువు పనుల పేరిట బిల్లులు చేసి గ్రంథాలయం, సీసీ రోడ్లు నిర్మించారని.. సంబంధిత క్షేత్ర సహాయకుడు బహిరంగంగానే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని గ్రామస్థులు ఫొటోలతో సహా డ్వామా పీడీకి అందజేశారు. పంచాయతీల్లో రికార్డుల నిర్వహణ, మస్తర్లలో దిద్దుబాటు వంటి లోపాలు వెలుగు చూశాయని పీడీ చిట్టిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు పి.రాధ, మురళీకృష్ణ, శైలజ, ఎస్ఆర్‌పీలు పున్నపునాయుడు, ఎం.తిరుపతిరావు, డీఆర్‌పీలు ఎ. సురేష్, ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మొత్తం 38 పంచాయతీల పరిధిలో రూ.7.70 లక్షల రికవరీకి ఆదేశించినట్టు డ్వామా పీడీ తెలిపారు.

సాధారణ ప్రసవాలు చేయరేం?

స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమిషనర్ సిరి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న కమిషనర్

టెక్కలి: 'జిల్లా కేంద్రాస్పత్రిలో సాధారణ ప్రసవాలు చేయరెందుకు? శస్త్ర చికిత్సల సంఖ్య ఎక్కువగా ఉండడానికి కారణమేంటి?' అంటూ ఏపీ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ సెకెండరీ హెల్త్ కమిషనర్ అట్టాడ సిరి వైద్యాధికారులను ప్రశ్నించారు. స్థానిక జిల్లా కేంద్రాస్పత్రిని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో సమీక్షిస్తూ... ప్రసూతి ఆపరేషన్లు ఎక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనిపై డాక్టర్ జ్ఞానజ్యోతి మాట్లాడుతూ ముహూర్తం ప్రకారం ప్రసవాలు చేయించాలని... నొప్పులు భరించలేమని ఇలా వివిధ రూపాల్లో గర్భిణుల బంధువులు, కుటుంబ సభ్యులు ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. దీనిపై కమి షనర్ అసహనం వ్యక్తం చేశారు. అవకాశం ఉన్న మేరకు నచ్చజెప్పి సాధారణ ప్రసవాలకు ప్రయత్నించాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితులలోనే సిజేరియన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులతో వివిధ అంశాలపై మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది డబ్బులు అడుగుతున్నారా? అని పలువురిని ఆమె ప్రశ్నించారు.

బెడ్స్ ఖాళీగా ఉన్నాయేం?

ఆసుపత్రిలో ఎక్కువ శాతం బెడ్స్ ఖాళీగా ఉన్నాయని... ఏమైనా కేసులు రిఫర్ చేస్తున్నారా అని సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యారావును ప్రశ్నించారు. వరుస రెండు రోజులు సెలవు కావడంతో ఆసుపత్రిలో చాలావరకు బెడ్స్ ఖాళీ అయ్యాయని ఆయన బదులిచ్చారు. ఉదయం 9.05 గంటలకు వైద్యులు, స్టాఫ్‌నర్సులు ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) అటెండెన్స్ తప్పనిసరి అన్నారు. సిబ్బంది 9.30గంటలు దాటి వస్తే మూడు రోజులు చూసి వారికి ఒక సీఎల్ కట్ చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. అప్పటికీ పెడచెవిన పెడితే కడప బదిలీ చేస్తానని అన్నారు. వైద్యులు, సిబ్బంది డెప్యుటేషన్లు, బదిలీలు కోరవద్దని సూచించారు. ఆసుపత్రిలో ఐ-డ్రాప్స్, కొన్నిరకాల ఇంజక్షన్లు లేవని, ఓపీ, ఐపీ రోగులకు మందులు చాలడం లేదని వైద్యులు, సిబ్బంది ఆమె ముందుంచారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఏ మందుల కొరత ఉంది? బడ్జెట్ వివరాలు తనకు సమాచారం అందించాలని సూచిం చారు. అనంతరం ఆమె విలేక రులతో మాట్లాడుతూ ఇటీవల పాము కాటుకు బాలుడు మృతి చెందిన సంఘటనపై దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు. కమిషనర్ సిరితో పాటు జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కమిషనర్ వస్తున్న విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది అప్పటికప్పుడు బెడ్‌షీట్లు మార్చడం, పరిశుభ్రంగా ఉంచడం వంటి పనులు చేపట్టడం గమనార్హం.

అనుమతి లేకుండా వసతి గృహాలు నిర్వహించొద్దు

పలాస రూరల్/ వజ్రపుకొత్తూరు: అనుమతులు లేకుండా పిల్లల వసతి గృహాలను నిర్వహించవద్దని జిల్లా బాలల హక్కుల అధికారి బీవీ రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో గల పిల్లల వసతి గృహాలు, వృద్ధాశ్రమాలను మంగళవారం సందర్శించారు. వసతులను, మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, కేవీ రమణ, పీఓ లావణ్య, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న రమేష్‌నాయుడు

కాశీబుగ్గ: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం కాశీబుగ్గ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, హెల్ప్‌లైన్ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు వచ్చి నపుడు చైల్డ్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, ఉమెన్‌సేఫ్టీకి 112, పోలీసు కంట్రోల్ రూమ్‌కు 100 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఏఎస్ఐ రేణుకరాణి, సామాజిక సేవా కార్యకర్త ప్రియదర్శిని, హెచ్ఎం చిన్నంనాయుడు, వైద్యులు ఎస్.చైతన్య, సంజీవరావు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో లాభాలు

మెళియాపుట్టి: సేంద్రియ వ్యవసాయంతో లాభాలు చవిచూడవచ్చని వెలుగు అసోసియేషన్ రిసోర్సుపర్సన్ నాగరాజు, జి.జగన్నాథం తెలిపారు. మంగళవారం అంపురం, పెంగువాడ రైతులకు దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవిరావు, హరిశ్చంద్రరావు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పిండిమిల్లును తెరిపించిన టీడీపీ నాయకులు

నరసన్నపేట: స్థానిక బొంతల వీధిలోని బి.రామారావుకు చెందిన పిండిమిల్లును టీడీపీ నాయకులు మంగళవారం తెరిపించారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షలతో పంచాయతీ అధికారులతో తాళాలు వేయించారని, దీంతో యాజమాని రామారావు మనస్థాపంతో మృతి చెందినట్లు భార్య సత్యవతి అన్నారు. కుటుంబ పోషణ భారం కావడంతో ఆమె టీడీపీ నాయకులను ఆశ్రయించారు. దీంతో పిండిమిల్లును తెరిపించి.. అప్పగించినట్లు తెలిపారు. ఈ వివాదానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటానని ఈవో చిన్నారావు విలేకరులకు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చందు

ఈదులవలస (పోలాకి): ఈదులవలస మోడల్ కళాశాలకు చెందిన కర్రి చందు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ, పీడీ. ఎం.నీలం తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో చందును అభినందించారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

మందస: భారతీయ జనతా పార్టీ పాలనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని శ్రీకాకుళం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం మందస అన్నపూర్ణమ్మ గ్రామదేవత ఆలయంలో మండల బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలందరూ ఐకమత్యం పని చేసి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పొందర దుదిష్టి, నాయకులు డి.పున్నయ్య, ఆర్.లక్ష్మణరావు, దేవానంద పట్నాయక్, హడ్డిగౌడో పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనే లక్ష్యం

పాతపట్నం: మారుమూల గిరిజన గ్రామాలకు మౌలిక సౌకర్యాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఈవోపీఆర్‌డీ కృష్ణారావు అన్నారు. పీఎం జన్‌మాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నమల్లిపురం, గంగువాడ గ్రామాలలో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కె.శ్రీదేవి, ఆర్.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

హరిపురం: ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డి.విజయ్‌కుమార్ సూచించారు. మందస మండలం సొండిపూడి గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 245 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శిరీష, రాపాక తిరుపతిరావు, సలిలి పాల్గొన్నారు.

నేత్రదానానికి ముందుకు రావాలి

మందస: నేత్రదానానికి ప్రజలు ముందుకు రావాలని మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మద్దిల సంపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం నేత్రదానం పై అవగాహనకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రోణంకి వెంకటరమణ, కృష్ణారావు, హేమలత, నిర్మల, ప్రేమ్‌కమార్, కాంతారావు పాల్గొన్నారు.

సెల్ఫ్ ఎసెస్‌మెంట్ పరీక్షలకు సిద్ధం

నందిగాం: మండలంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న సెల్ఫ్ ఎసెస్‌మెంట్ పరీక్షలకు అధికారులు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల 4 వరకు జరిగే పరీక్షలకు ప్రశ్నపత్రాలను ఎంఆర్‌సీలో మండల విద్యాశాఖాధికారి జి.నర్సింహులు ఆధ్వర్యంలో సీఆర్‌పీలు పాఠశాలల వారీగా సిద్ధం చేశారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



న్యాయవాదులు, అధికారులతో సమీక్షిస్తున్న న్యాయాధికారి ప్రసన్నలత

పలాస: జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ న్యాయాధికారి బీఎంఆర్ ప్రసన్నలత కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో మంగళవారం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారులకు లోక్‌అదాలత్ ఆవశ్యకతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, కార్యదర్శి పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జీఎంఎస్ అనిల్‌రాజు, రవి, ప్రభాకర్, పీఎల్ నారాయణ, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, తహసీల్దారులు సత్యం, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పీఎం జన్‌మాన్-2పై గ్రామసభలు

నందిగాం: అన్నాపురం, కరజాడ గ్రామాల్లో పీఎం జన్‌మాన్-2 కార్యక్రమంపై మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.రాజారావు, ఏపీవో ఎం.నాగరాజు, మండల స్వచ్ఛ కన్వీనర్ రాంబాబు, ఆర్ఐ పి.కిరణ్, స్థానిక సర్పంచ్ బి.ఇంద్రవేణి పాల్గొన్నారు.

ఉచితంగా పురుగు మందులు ఇవ్వాలి

మెళియాపుట్టి: గిరిజన రైతులకు ఉచితంగా పురుగుమందులు ఇవ్వాలని ఆ సంఘ నాయకులు బైరిసింగి లక్ష్మీనారయణ కోరారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పురుగు మందులు ఉచితంగా ఇచ్చింద న్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పందించి రైతులుకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని కోరారు.

నూతన కార్యవర్గం

పలాస: జిల్లా మన ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ కుమార్‌నాయక్, గౌరవ అధ్యక్షుడిగా తెప్పల కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా డి.ఎ.స్టాలిన్, కోశాధికారిగా బమ్మిడి కృష్ణారావు, ఉపాధ్యక్షురాలిగా మద్దు ఈశ్వరమ్మ, కార్యవర్గ సభ్యులుగా తోట సింహాచలం, సారక మోహనరావు, తంగి శోభారాణిలను ఎన్నుకున్నారు.

తాగునీరు అందిస్తాం

కొత్తూరు: ఆకులతంపర గ్రామంలో మంచినీటి పథకం గదికి స్థానిక వ్యక్తి తాళం వేయగా, గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయిందని ఇటీవల సర్పంచ్ నాగళ్ల అప్పన్న ఫిర్యాదు చేశారు. ఆర్‌డీవో సుదర్శనదొర ఆకులతంపరలో పర్యటించి నీటి సరఫరా చేసే గదిని పరిశీలించారు. వచ్చే నెలలో గ్రామసభ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగళ్ల అప్పన్న, ఈవోఆర్‌డీఈ ప్రసాదరావు, డీటీ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష

నందిగాం: గృహ నిర్మాణ పథకం అమలు తీరుపై మండల ప్రత్యేకాధికారి, జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ రమణి మంగళవారం సమీక్షించారు. ఇంజనీరింగ్ సహా యకులకు సూచనలు చేశారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ దినేష్‌కుమార్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పరిషత్ ఏవో ధనలక్ష్మి, వర్క్ఇన్ స్పెక్టర్లు శంకరరావు, దాసు తదితరులు ఉన్నారు.

బోధనేతర పనులు వద్దు

నరసన్నపేట: ఉపాధ్యాయులకు బోధనేతర పనులను తప్పించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం బాడాం, సుందరాపురం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో మాట్లాడారు. వివిధ రకాల యాప్‌లతో బోధనకు దూరం చేయడం సరికాదన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

టెక్కలి: తలగాం జెడ్పీ హైస్కూలులో మంగళవారం బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణారావు, సంస్థ డైరెక్టర్ రామముని, రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యావతి, లత, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గిరిజనుల స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక



సమస్యలపై చర్చిస్తున్న వడిత్య శంకర్ నాయక్

జలుమూరు: మాకివలస గిరిజనుల సమస్యలు, స్థితిగతులు ప్రభుత్వానికి నివేదించి.. న్యాయం చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ అన్నారు. ఈ గిరిజన గ్రామాన్ని మంగళవారం సందర్శించి సమస్యలు, స్థితిగతులు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేసి ఈ భూములన్నీ ఒక భూస్వామి పేరున రెవెన్యూ రికార్డులు చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిం చారు. ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యునిగా తాను వచ్చినప్పటికీ వాస్తవాలు తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులు రానందుకు ఆయన అసహనం వ్యక్తం చేశారురు. తహసీల్దారుకు ఫోను చేసి మాకివలస రాకపోవడానికి గల కారణం అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి, ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

టెక్కలి: కేంద్రం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.దాలయ్య మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. యూపీఎస్ మేలంటూ కేంద్రం అంకెలగారడీ చేసిం దని పేర్కొన్నారు. ఈ నెల 30న సాయంత్రం ఇందిరా గాంధీ కూడలి వద్ద దీనిపై నిరసన చేపడతామన్నారు. గణపతిరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: సీపీఎస్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న నూతన పింఛను విధానం సరైనది కాదని, దాని వల్ల ఉద్యోగులకు న్యాయం జరగదని యూటీఎఫ్ జిల్లా సీపీఎస్ కన్వీనర్ గొండు నారాయణరావు అన్నారు. మంగళవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా జర్జంగి, తిలారు, చిన్నబమ్మిడి, నిమ్మాడ, హరిశ్చంద్రపురం, కోటబొమ్మాళి, లఖందిడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

సంతబొమ్మాళి: జగన్నాథపురంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పూర్ణసైకియా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో-కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, బీజేపీ మోర్చా(ఎస్టీ) జిల్లా అధ్యక్షుడు జన్ని పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుని మృతికి సంతాపం

హరిపురం: మందస మండలం బీఎస్ పురం గ్రామానికిచెందిన దళిత సంఘ నాయకులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రట్టి లింగరాజు మృతికి నాయకులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానయ్య, జెడ్పీటీసీ నవర చంద్రమ్మ పాల్గొన్నారు.







వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

- వాడవాడలా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- ఆలయాల్లో విశేష పూజలు
- ఉట్టికొట్టి ఆనందం పొందిన యువత

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం కూడా పలు ఆలయాలు, వీధుల్లో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలను సందర్శించి విశేష పూజల్లో పాల్గొని తరించారు. శ్రీకాకుళం నగరంలోని నారాయణ తిరుమలలో వేంకటేశ్వర స్వామి జన్మనక్షత్రం, కృష్ణాష్టమి సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం, క్షీరాభిషేకం, వజ్రకవచం, పుష్పాలతో అలంకరణ చేశారు. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గురుగుబెల్లి యతిరాజులు పర్యవేక్షణలో అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 108 కలశాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అలాగే వివిధ ఆలయాల్లో శ్రీకృష్ణునికి విశేష పూజలు చేశారు. వీధుల్లో చల్లకుంబాలు (ఉట్టికొట్టే) ఉత్సవంలో యువత ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. వివిధ దేవాలయాలు, సంస్థల ఆధ్వర్యంలో చిన్నారులకు శ్రీకృష్ణ, గోపికల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అలాగే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

-ఆంధ్రజ్యోతి బృందం


టెక్కలి: కోలాటం ఆడుతున్న విద్యార్థినులు


జలుమూరు: శ్రీముఖలింగంలో గోవుకు పూజ చేస్తున్న అర్చకులు, ఈవో


శ్రీకాకుళం కల్చరల్: అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటిక కేంద్రంలో శ్రీకృష్ణ, గోపిలక వేషధారణలో చిన్నారులు


శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమలలో వెంకన్న స్వామి అలంకరణ


ఇచ్ఛాపురం: పూజలందుకున్న కన్నయ్య


అబ్బాయి పేటలో తిరువీధి

కాలువలో గల్లంతైన వ్యక్తి మృతి


దుర్గాప్రసాద్ మృతదేహం

హిరమండలం: హిరమండలం పెద్దకోరాడ వీధి వంతెన సమీపంలో వంశధార కుడి కాలువలో దూకి గల్లంతైన దుర్గాప్రసాద్ మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైంది. మైత్రి కాలనీకి చెందిన దుర్గాప్రసాద్ వ్యాన్ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో తల్లి సావిత్రమ్మ సోమవారం మందలించింది. దీంతో మనస్తాపం చెంది వంశధార కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాలువలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వంశధార అధికారులు నీటి విడుదల నిలిపివేసిన సంగతి తెలిసిందే. నీరు తగ్గిన తరువాత వంతెనకు కొద్ది దూరంలో మృతదేహం బయట పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ నారాయణస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ ఢీకొని మరో వ్యక్తి..


కృష్ణారావు (ఫైల్)

ఎచ్చెర్ల: అల్లినగరం జంక్షన్‌కు సమీపంలో హైవేపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టుశాలి పేటకు చెందిన లావేటి కృష్ణారావు (45) మృతి చెందారు. పోలీసులు తెలిసిన వివరాలిలా ఉన్నాయి.. కృష్ణారావు తన మిత్రుడు లావేరు మండలం సెగిడిపేటకు చెందిన మెండ సూర్యనారాయణతో కలిసి ద్విచక్ర వాహనంపై చిలకపాలెం నుంచి అరిణాం అక్కి వలస వైపు వెళ్తుండగా టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న కృష్ణారావు అక్కడికక్కడే మృతిచెందగా, సూర్యనారాయణకు గాయాలయ్యాయి. మృతుడు శ్యాంపిస్టన్స్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

మెళియాపుట్టి: ఒడిశా నుంచి అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ టి.రాజేష్ తెలిపారు. మంగళవారం దీనబంధుపురం వద్ద తనిఖీ చేపట్టగా జలగలింగుపురం గ్రామానికి చెందిన గొర్లె దుర్యోధన వద్ద నుంచి 10 బీరు సీసాలు, రాయల్ గ్రీన్ నాలుగు సీసాలు పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దోషులను శిక్షించాలి

శ్రీకాకుళం క్రైం: వైసీపీ కార్యకర్త హత్య కేసులో దోషులను శిక్షించాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌తో కలిసి వినతిపత్రం అందించారు. ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేటలో వైసీపీ కార్యకర్త కూన ప్రసాద్‌ను కొట్టి హత్య చేసిన కేసులో 12 మందిపై ఎఫ్ఐఆర్ వేశారని, నలుగురుని అరెస్టు చేశారని, మిగిలిన వారిని పట్టుకుని శిక్షించాలని కోరారు.

ఘనంగా అసిరితల్లి పండగలు

పొందూరు: పిల్లలవలస గ్రామంలో అసిరితల్లి అమ్మవారి ఆలయ మూడో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం గ్రామస్థులు ముర్రాటలు సమర్పించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తులు కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చల్లదనం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పొందూరులో అసిరితల్లి పండగలు ఘనంగా నిర్వహించారు. 12 ఏళ్ల తరువాత ఈ పండుగలు నిర్వహించడంతో దూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ● **జి.సిగడాం:** మదుపాం గ్రామంలో గ్రామ దేవత అసిరితల్లి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అసిరితల్లి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. వందలాది మంది మహిళలు ముర్రాటలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ బోగాది అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆదిత్యుని ఆదాయం రూ.68.59 లక్షలు

అరసవల్లి: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలోని హుండీల లెక్కింపు మంగళవారం అనివెట్టి మండపంలో ఈవో రమేష్‌బాబు, ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జూన్ 10 నుంచి ఈనెల 27వ తేదీ వరకు 77 రోజులకు వివిధ రూపాల్లో రూ.68,59,166 ఆదాయం వచ్చింది. అలాగే 37 గ్రాముల బంగారం, 3.400 గ్రాముల వెండి, 16 అమెరికా డాలర్లు, ఇతర దేశాల నోట్లు వచ్చాయి. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో శ్యామలరావు, ఆమదాలవలస ఈవో తమ్మినేని రవి తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురవుతున్న ప్రాంతం పరిశీలన



పరిశీలిస్తున్న ఆర్డీవో రంగయ్య

గార: గార వద్ద వంశధార నది కోతకు గురవుతున్న ప్రాంతాన్ని ఆర్డీవో రంగయ్య మంగళ వారం అధికారులతో కలిసి పరిశీలించారు. వంశధారకు తరచూ వస్తున్న వరదల కారణంగా నదీ ప్రవాహ దిశ మారి కె.మత్స్యలేశం బీచ్ కొట్టుకుపోయిన నేపథ్యంలో తదుపరి తీసుకోవాల్సిన చర్యలను అధికారుల బృందం పరిశీలించింది. నదీ ప్రవాహం గ్రామం వైపు రాకుండా మళ్లించేందుకు అవసరమైన సాంకేతిక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం గ్రామం వైపు ఉండడంతో నదికి అవతలి వైపు ఉన్న ఇసుకను ఇక్కడికి తీసుకువచ్చి వేయడం ద్వారా నదీ ప్రవాహ గమనాన్ని మళ్లించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్‌కు నివేదించనున్నట్లు వారు తెలిపారు. అలాగే ఇసుక డిపాజిట్ కేంద్రం మంజూరైన నేపథ్యంలో సదరు ప్రదేశాన్ని సందర్శించి పరిశీలన చేశారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ సుధాకర్, మైనింగ్ శాఖ డీడీ సత్యనారాయణ తహసీల్దార్ ఎస్.రమణారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పీస వెంకట రమణమూర్తి, మాజీ సర్పంచ్ బడగల వెంకట అప్పారావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎచ్చెర్ల: విద్యార్థి దశలో మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ, ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. యువత గంజాయి, మద్యపానం, ధూమపానం తదితర చెడు అలవాట్లకు బానిసైతే జీవితం నాశనమవుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.అనూరాధ, డాక్టర్ జి.పద్మారావు, ఎన్ఎస్ఎస్ పీవోలు డాక్టర్ ఎస్.అరుణకుమారి, టి.భవాని పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై కేసు నమోదైతే పీడీ యాక్టు తప్పదు: డీఎస్పీ



శ్రీకాకుళం క్రైం: శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పీడీ యాక్టు అమలు చేస్తామని డీఎస్పీ సీహెచ్ వివేకానంద స్పష్టంచేశారు. మంగళవారం ఆయన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రౌడీషీట్ తొలగించబడిన వారు, జూదం, బెట్టింగ్, సెటిల్ మెంట్లు తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు వారిపై మళ్లీ రౌడీషీట్ తెరుస్తామన్నారు. నేర నియంత్రణకు కృషి చేస్తామన్నారు. అనంతరం సీఐలు, ఎస్ఐలు మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి అభినందించారు.

గంబూషియా చేపలతో దోమల నియంత్రణ: డీఎంహెచ్‌వో

అరసవల్లి: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా దోమల నివారణకు గంబూషియా చేపపిల్లలను చెరువుల్లో విడిచిపెడుతున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ బి.మీనాక్షి అన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణకు గాను మంగళవారం అరసవిల్లిలోని ఆలయ ఇంద్రపుష్కరిణి, గ్రామంలోని చెరువులు, నీటి గుంతల్లో గంబూషియా చేప పిల్లలను నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి విడిచిపెట్టారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశాలతో నగరంతో పాటురూరల్ మండలంలో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. టీడీపీ నగర బీసీ అధ్యక్షుడు ఉంగటి వెంకటరమణ, నేతలు ఎన్.సూరిబాబు, డీఎంవో సత్యనారాయణ, ఎంహెచ్‌వో సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

● **కంచిలి:** విష జ్వరాలు వ్యాప్తికి దోమలే కారణమని, వీటిని గుడ్ల దశలో నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సబ్‌డివిజనల్ మలేరియా అధికారి ఎన్.లక్ష్మీనారాయణ, జిల్లా మలేరియా కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్ అన్నారు. కంచిలి మండలం బూరగాం, గోకర్ణపురం, జలంత్రకోట, మఠం సరియాపల్లి, అంపురం, కర్తలి, మఠంకంచిలి, సోంపేట మండలం జింకిభద్ర, పలాసపురం గ్రామాల్లోని చెరువుల్లో మంగళవారం గంబూషియా చేప పిల్లలను విడిచిపెట్టారు. సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, ఎంఎస్ పల్లి సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాత్రి గస్తీతో నేర నియంత్రణకు చెక్

● ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైం: జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో గస్తీని పటిష్ఠంగా నిర్వహించడం ద్వారా నేర నియంత్రణకు చెక్ పెట్టాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది రోజులుగా రాత్రి గస్తీని పటిష్ఠం చేయడంతో జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ల పరిధిలో నైట్ బీట్‌కు కేటాయించిన సిబ్బంది, బీట్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పగటి పూట దొంగతనాలు జరిగితే నేరం జరిగిన తీరు, నిందితుల ఆనవాళ్ల తెలిపే సిబ్బందిని అప్రమత్తం చేయాలని, పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బస్సు, రైల్వే స్టేషన్లలో రాత్రివేళల్లో బస చేసే ప్రయాణికులు, అపరిచితుల వివరాలను సేకరించాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ డా.జి.ప్రేమ్‌కాజల్, డీఎస్పీ వివేకానంద, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన పోలీసు అధికారులు

శ్రీకాకుళం క్రైమ్: ఇటీవల సాధారణ బదిలీల్లో జిల్లాకు వచ్చిన పోలీసు అధికారులు మంగళవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద, మెరైన్ సీఐ బి.ప్రసాదరావు, నరసన్నపేట, సారవకోట, మందస, ఇచ్ఛాపురం రూరల్, బూర్జ ఎస్ఐలు సీహెచ్ దుర్గాప్రసాద్, బి.అనిల్‌కుమార్, ఖాదర్ బాషా, ఇ.శ్రీనివాస్, ఎం.ప్రవల్లిక ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి విధులకు సంబంధించి పలు సూచనలు చేశారు.

దివ్యాంగ వృద్ధుడి వద్దకు ఎస్పీ


దివ్యాంగ వృద్ధుడితో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయానికి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మంగళ వారం వస్తున్న సమయంలో ఓ దివ్యాంగ వృద్ధుడు కార్యాలయ సమీపంలో ఎదురుపడ్డాడు. దీంతో ఎస్పీ ఆయన వద్దకు వెళ్లి ఎందుకు వచ్చారని అడిగారు. ఎల్ఎన్ పేట మండలం కొవిలాం గ్రామానికి చెందిన వాడినని, తన పేరు పైలా మాధవయ్య అని, నాటుకోళ్ల విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నానని తెలిపాడు. అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి తన కోళ్లను దొంగిలించాడని, దీనిపై సరుబుజ్జిలి పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదని కన్నీళ్లతో వివరించారు. ఎస్పీ స్పందిస్తూ.. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కోళ్లు అపహరించిన వ్యక్తితో బాధితుడికి నష్టపరిహారం ఇప్పించాలని ఆదేశించారు. దీంతో ఆ వృద్ధుడు ఆనందం వ్యక్తంచేశాడు.

విద్యతోనే ముందడుగు: ఎమ్మెల్యే అశోక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

కంచిలి: విద్యతోనే బాలికలు, మహిళలు ముందడుగు వేయగలరని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. జాడుపూడి కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో 'ఆడపిల్లలను చదివిద్దాం-ఆడపిల్లలను రక్షిద్దాం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో మహిళలకు, బాలికలకు రక్షణ కరువవుతోందన్నారు. బయట జరిగే అకృత్యాలను ఎదుర్కొనే ధైర్యం చదువు వల్లే వస్తుందన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 181, 1098, 112 ఉచిత ఫోన్ నెంబర్లకు కాల్‌చేసి సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకుమారి, పీఎఫ్‌వో రేణు కుమారి, సోషల్ కౌన్సిలర్ ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు లక్ష్యం: ఎమ్మెల్యే శంకర్


కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే శంకర్

గార: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీరందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటు న్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బందరువానిపేటలో జల్‌జీవన్ మిషన్ ద్వారా కొళాయిల ఏర్పాటుకు మంగళవారం కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, జల్‌జీవన్ అధికారులు పాల్గొన్నారు.

రేపు వీహెచ్‌పీ 60 ఏళ్ల సంబరాలు

లావేరు: విశ్వహిందూపరిషత్ 60 ఏళ్ల సంబరాలు గురువారం నిర్వహిస్తున్నట్లు బీజేపీ విజయనగరం పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇజ్జాడ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తాళ్లవలసలో కరపత్రాలను విడుదల చేశారు. వీహెచ్‌పీ ఏర్పాటై 60 ఏళ్లయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

ఇచ్ఛాపురం: దేశం నుంచి హెచ్ఐవీని పారదోలి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పురుషోత్తపురం యూపీహెచ్‌సీ వైద్యురాలు బి.శ్రీకన్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, హెచ్ఐవీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం హెల్త్ ఎడ్యుకేటర్ వై.రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ కేశవరావు, ఆర్.కుమార్, కె.శాంతకుమారి, యర్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వ్యవసాయ యాంత్రీకరణ మేళా

శ్రీకాకుళం రూరల్: నైర ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో గురువారం వ్యవసాయ యాంత్రీకరణ మేళా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు డాక్టర్ పీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలి పారు. ఉదయం 9 గంటల నుంచి 9.30 వరకు పేర్ల నమోదు, అనంతరం క్షేత్ర సందర్శన నిర్వహిస్తామన్నారు. రైతులు పాల్గొనాలని కోరారు.

గిరిజన గ్రామాల్లో అధికారుల సర్వే

కంచిలి: 'ప్రధానమంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్'లో భాగంగా మండలంలోని బొగాబెణి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. రొంగొమటియా గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఏయే సమస్యలున్నాయన్న వివరాలు సేకరించారు. గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని, ఉపాధి జాబ్ కార్డులు మంజూరు చేయాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో ఎంఈవో చిట్టిబాబు, ఏపీవో ధనుంజయ, ఎంపీటీసీ సభ్యుడు బి.వైకుంఠరావు, ఆర్ఐ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- తామాడ, పట్నవానిపేట వద్ద డంపింగ్
- జేబులు నింపుకుంటున్న వైసీపీ నేతలు
- పట్టించుకోని అధికారులు


పట్నవానిపేట వద్ద నిలువ ఉంచిన ఇసుక

లావేరు: మండలం నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో అడ్డూ అదుపూ లేకుండా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించి జేబులు నింపు కున్న వైసీపీ నేతలు ప్రస్తుతం కూడా అదే స్థాయిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికా రులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బుడుమూరు, తామాడ, లక్ష్మీపురం గ్రామాల వద్ద ఉన్న పెద్దగెడ్డలోని ఇసుకను ఎక్స్‌కవేటర్లతో బయటకు తీసి తామాడ మోడల్ స్కూల్, పట్నవానిపేట సమీపంలో డంపింగ్ చేయడంతోపాటు సమీపంలోని సముద్రపు ఇసుకను తెప్పించి రెండూ మిక్స్ చేసి ఈ ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా అర్ధరాత్రి సమయాల్లో సాగుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ అర్ధరాత్రి సమయంలో సుమారు 10 నుంచి 12 లారీల ఇసుకను విశాఖకు అక్రమంగా తరలిస్తున్నారు. వైసీపీ నేతల కనుసన్నల్లో సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, భూగర్భజల శాఖ, పంచాయతీల అధికారులు తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ వై.జోగారావు వద్ద ప్రస్తావించగా మండలం నుంచి ఇసుక అక్రమ రవాణా విషయం మా దృష్టికి రాలేదన్నారు. ఇసుక అక్రమ రవాణా జరిగినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

జ్వరాల విజృంభణ

- కిటకిటలాడుతున్న సీహెచ్‌సీ
- రోజుకు 180 మంది వరకు ఓపీ


వార్డులో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

సోంపేట: గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏ గ్రామం వెళ్లినా జ్వర పీడితులే కనిపిస్తున్నారు. ఏ ఆసుపత్రి చూసిన రోగులతో కిటకిటలాడుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య లోపం, పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వంటి కారణాలతో వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి ఇంటిలో ఇద్దరు, ముగ్గురు మంచాన పడుతున్నారు. జ్వరం రెండు, మూడు రోజుల్లో తగ్గుతున్నప్పటికీ కీళ్ల నొప్పులు, కాళ్ల వాపులు, జాయింట్ నొప్పులు మాత్రం తగ్గడంలేదని వారు వాపోతున్నారు. స్థానిక సామాజిక ఆసు పత్రిలో గత పదిరోజులుగా రోజుకు సుమారు 180 మంది చొప్పున ఓపీకి వస్తున్నారంటే జ్వరాల తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆదివారం సెలవు, సోమవారం కృష్ణాష్టమి అయిన ప్పటికీ ఆసుపత్రిలో ఓపీ తగ్గలేదు. ఇది జ్వరాల తీవ్రతకు అద్దం పడుతోంది. ఎక్కువగా డెంగ్యూ జ్వరాలు వచ్చి ప్లేట్‌లెట్స్ పడిపోయి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పలాసపురం గ్రామంలో విషజ్వరంతో ఓ వ్యక్తి మృతిచెందిన విషయం విదితమే. అలాగే పలు గ్రామాల్లో విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇక్కట్లకు గురైన వారు ఉన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో పంచా యతీ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల జ్వరాలు సోకుతున్నాయని బాధితులు వాపోతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు వైద్య శిబిరాలను నిర్వహించి జ్వరాలను అదుపులోకి తీసుకురావాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చొక్కాకుల బంద ఆక్రమణలను తొలగించండి


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఆమదాలవలస: మునిసిపాలిటీ ఆరో వార్డు పరిధిలోని కాళింగ మన్నయ్యపేటలో చొక్కాకుల బంద ఆక్రమణలకు గురైందని, తక్షణం వీటిని తొలగించి బందను పరిరక్షిం చాలని గ్రామా నికి చెందిన రైతులు కోరారు. ఈ మేరకు రైతులు కూన సుందరరావు, పాతిన రమణ, పైడి మోహన్‌రావు తదితరులు కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ బంద 5.62 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, కొందరు పెత్తందార్లు ఆక్రమించి బందను కప్పేశారని, దీంతో ఆయకట్టుకు నీరందడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు, సర్వేయర్ల బృందం ఈ బందను పరిశీలించి ఆక్రమణకు గురైనట్టు గుర్తించి హద్దులను నిర్ణయించా రన్నారు. తదుపరి చర్యలు తీసుకుని బందను పరిరక్షించాలని వారు కోరారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

ఆమదాలవలస: పట్టణ పరిధిలో హౌసింగ్ లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ ఏఈ డి.సన్యాసిరావు, వార్డు సచివాలయాల ఎమినిటీస్ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు అవగాహన కలిగించి పనులు ప్రారంభించేలా కృషి చేయాలన్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్యాలను సాధించాలన్నారు.

నారాయణపురం కాలువలో పూడికల తొలగింపు


పూడికలు తొలగిస్తున్న రైతులు

పొందూరు: నారాయణపురం కాలువలో సాగునీరు రాకపోవడంతో మంగళవారం రైతులే స్వచ్ఛందంగా పూడికలను తొలగించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనేపథ్యంలో నీటిని విడుదల చేశారు. అయితే పూడికల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నందున రైతులే గుర్రపు డెక్కను తొలగించేందుకు సిద్ధమయ్యారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు


వాలీబాల్ పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం స్పోర్ట్స్: మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో మంగళ వారం క్రీడా పోటీలను నిర్వహించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్, ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్ పర్య వేక్షణలో శిక్షకులు మాధురి, హరికృష్ణ, మణి, కె.డిల్లేశ్వరరావు పోటీలను నిర్వహించారు.

క్షేత్ర సహాయకుడిపై విచారణ

ఆమదాలవలస: కొత్తవలస గ్రామ క్షేత్ర సహాయకుడు బొడ్డేపల్లి వెంకట రమణపై గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఉపాధి హామీ ఏపీడీ లోకేష్ మంగళవారం విచారణ చేపట్టారు. కొత్తవలసలో ఉపాధి హామీ వేతనదారుల సమక్షంలో ఈ విచారణ నిర్వహించారు. క్షేత్ర సహాయకుడు బంధువులు, గ్రామంలో లేని వారి పేరిట మస్తర్లు వేసి నిధులు దుర్వినియోగం చేశాడని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఏపీడీ లోకేష్ మాట్లాడుతూ.. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీవో సురవరపు లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

జి.సిగడాం: సంతవురిటి ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆయుష్ ఆరోగ్య మందిరంలో యోగా శిక్షకులుగా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైద్యాధికారి పి.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ యోగా, డిప్లమో యోగా వారు అర్హులన్నారు. శిక్షకులుగా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30వ తేదీ 11 గంటల్లోగా హోమియో వైద్యశాలలో సంప్రదించా లన్నారు.

ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

ఇచ్ఛాపురం: ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని గిలాయివీధి, డబ్బూరువీధి, సిందిరివీధి, ఉప్పలవీధి జంక్షన్‌ల మీదుగా జలయాత్ర చేపట్టారు. వేదపండితులు తెన్నేటి తేజేశ్వరశర్మ, ఒడిశాకు చెందిన హరమోహన్ శర్మ, చంద్రభాను శర్మ ఆధ్వర్యంలో సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, పంచగవ్యప్రాశన, హోమాలు నిర్వహించారు. బుధవారం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తిరుమలలో భక్తిగీతాలాపన


భక్తిగీతాలాపన చేస్తున్న దృశ్యం

గార: టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలో నాద నీరాజనం కార్యక్రమంలో భాగంగా బూరవెల్లికి చెందిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి భజన బృందానికి అవకాశం వచ్చింది. గ్రామ పురోహితులు అరవెల్లి సీతారామస్వామి ఆధ్వర్యంలో ఇటీవల భజన బృంద సభ్యులు తిరుమలలో భక్తిగీతా లాపన, భజనలు చేశారు. వీరిని టీటీడీ అధికారులు సత్కరించారు.

రాజ్యాంగ విధులపై అవగాహన అవసరం

గుజరాతీపేట: రాజ్యాంగం, దాని విధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక వికాస్ హైస్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. రాజ్యాంగాన్ని ఇప్పటికీ 116 సార్లు సవరించారన్నారు. లోక్ అదాలత్ వల్ల ఉపయోగాలను వివరించారు. న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్, హెచ్ఎం జి.నిర్మల, యాజమాన్య ప్రతినిధులు కె.వేణుగోపాలరావు, కె.మురళి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అభినందనీయం

గుజరాతీపేట: నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమని డీఈవో ఎస్.తిరుమల చైతన్య అన్నారు. నగరాల సామాజిక వర్గంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ సంఘ నేత, సామాజికవేత్త బీవీ రవిశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో బాలమాన్ సింగ్, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఇందిరా ప్రసాద్, ఎస్.జోగినాయుడు, గుడ్ల సత్యనారాయణ, పీజీ గుప్తా, రేణుక పాల్గొన్నారు.

ఈవోగా శాంతికుమారి

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీ ఈవోగా ఎం.శాంతిని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతి ఇస్తూ ఇక్కడ నియమించారు. బుధవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

బంగారు గొలుసుల అపహరణ

ఒడిశా

పర్లాకిమిడి: పట్టణంలోని కత్త బస్టాండ్ జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం చైన్ స్నాచర్లు ఓ మహిళ మెడ లోని బంగారు గొలుసులు అపహరించారు. సేరి వీధికి చెందిన లత కొత్త బస్టాండ్ జంక్షన్ వద్ద ఆహార కేంద్రానికి పనులు నిమిత్తం స్కూటీపై వెళ్తుండగా కొత్త బస్టాండ్ సమీపంలో వెనుక వైపు నుంచి బైక్‌పై వచ్చిన దుండగులు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల రెండు బంగారు చైన్లు తెంచుకొని పరారయ్యారు. ఆదర్శ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.